క్లుప్తంగా...

పదేళ్లలో.. వందేళ్ల అభివృద్ధి


ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

ఉప్పల్: తెలంగాణ ప్రజల కలలను నిజం చేస్తూ పదేళ్లలో వందేళ్ల అభివృద్ధి జరిగిందని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఉప్పల్ నియోజకవర్గంలో వాడవాడలా వేడుకగా జరిగాయి. ఉప్పల్ జీహెచ్ఎంసీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడుపుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, స్థానికులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన


కంటి పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ నవనీత్‌సర్వే

గౌతంనగర్: ప్రతి ఒక్కరు నేత్రాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వింద్యా హెల్త్‌కేర్ స్పెషలిస్ట్ క్లినిక్స్ వ్యవస్థాపకులు, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ నవనీత్ సర్వే, కంటి వైద్య నిపుణులు, డాక్టర్ రాహుల్ కురగంటిలు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని మల్కాజిగిరి యాదవనగర్‌లో ఉన్న వింద్యా హెల్త్‌కేర్ స్పెషలిటీ క్లినిక్స్‌లో శుక్రవారం ఉచితంగా కంటి, ఆర్థో పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమానికి డాక్టర్ నవనీత్‌సర్వే, డాక్టర్ రాహుల్ ముఖ్య అతిథులుగా హాజరై సుమారు 200 మందికి పరీక్షలు నిర్వహించారు. రానున్న రోజుల్లో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను మరిన్ని నిర్వహిస్తామన్నారు.

మల్లికార్జున స్వామి వార్షిక ఉత్సవాలు


ప్రత్యేక అలంకరణలో స్వామివారు

గౌతంనగర్: చారిత్రాత్మిక మల్లికార్జునగర్‌లోని మల్లన్న ఆలయంలో స్వామివారి 26వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయ నుంచి గణపతి పూజ, పుణ్యాహవచనం, ధ్వాజారోహనం, మండపారాధన, రుద్రాభిషేకం, మహా హారతి, తీర్థప్రసాద వితరణతో పాటు సాయంత్రం మండపారాధన, మహా హారతి, స్వామి అమ్మ వార్ల పూర్ణకుంభ కళశాల స్థాపన తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

క్రియాశీల రాజకీయాల్లోకి కేఎల్ఆర్

మేడ్చల్: రేవంత్‌రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడైనప్పటి నుంచి రాజకీయాలకు, కాంగ్రెస్ పార్టీకి దూరంగా ఉన్న మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ మాజీ సభ్యుడు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి(కేఎల్ఆర్) తిరిగి క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నగరంలో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంలో లోకసభ మాజీ స్పీకర్ మీరాకుమార్ పర్యటనలో ఆయన పాల్గొన్నారు. మీరాకుమార్ పర్యటనకు ఆయన ఇన్‌చార్జిగా ఉండి గన్‌పార్క్ వద్ద అమరవీరులకు నివాళులర్పించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. చేవెళ్ల ప్రాంతానికి చెందిన కేఎల్ఆర్ 2009లో దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశీస్సులతో మేడ్చల్ నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేసి ఎమ్మెల్యేగా విజయం సాధించాడు. ఆ తర్వాత జరిగిన 2014, 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీచేసి ఓడిపోయాడు. అప్పటివరకు నియోజకవర్గంతో టచ్‌లో ఉన్నాడు. రేవంత్‌రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడని ఏఐసీసీ నుంచి ప్రకటన వెలువడగానే రాష్ట్ర కాంగ్రెస్‌లో ఆయన మొదట ధిక్కార స్వరం వినిపించి కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు. రాజీనామా ఆమోదం కాకున్నా ఆయన పార్టీకి, నియోజకవర్గానికి, రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉండిపోయారు. ఇటీవల నేతల పునరేకీకరణలో భాగంగా పీసీసీ దూతలు ఆయన నివాసానికి వెళ్లి రేవంత్‌తో మాట్లాడించడంతో ఆయన అలకపాన్పు దిగారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నాయకుడు కావడంతో రాబోయే ఎన్నికల్లో మేడ్చల్ నుంచి పోటీ చేస్తారా, లేదంటే ఇతర నియోజకవర్గాలకు వెళతారా, ఎంపీకి పోటీ చేస్తారా అనేది ఆయన స్పష్టం చేయాల్సి ఉంది. మేడ్చల్ కాంగ్రెస్‌లో హరివర్ధన్‌రెడ్డి, వజ్రేష్‌యాదవ్‌ల రూపంలో ఇప్పటికే రెండు వర్గాలు పోటీ పడుతుండగా కేఎల్ఆర్ పునరాగమనంతో మేడ్చల్ కాంగ్రెస్ మరో గ్రూపు పురుడుపోసుకుంది.

దశాబ్ది సంబురం

హబ్సిగూడ: ఉద్యమ స్ఫూర్తితోనే బంగారు తెలంగాణ కల సాకారమైందని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం హబ్సిగూడలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి జెండావిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, సుధాకర్, డాక్టర్ బీవీ.చారి, లక్ష్మీనారాయణ, శ్రీధర్, శివ, లింగానాయక్, రవినాయక్, రాజు, అద్వైతరెడ్డి, అశోక్, భాగ్యలక్ష్మీ, నలినిరెడ్డి, ధనలక్ష్మీ, భాగ్యరేఖ, రాజ్యలక్ష్మీ, సవిత, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రామంతాపూర్: నేతాజీనగర్‌లో శుక్రవారం టీఆర్ఎస్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జెండావిష్కరణ చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మహ్మద్ ముస్తాక్, తిప్పాని సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దశాబ్ది దినోత్సవ వేడుకల్లో మేయర్ సామల బుచ్చిరెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.


మల్కాజిగిరి చౌరస్తాలో..
డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవిగౌడ్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.


మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు


బోడుప్పల్‌లో అవతరణ దినోత్సవ వేడుకల్లో మేయర్ సామల బుచ్చిరెడ్డి


సత్యసాయిసేవా సమితి ఆధ్వర్యంలో దివ్యాంగులకు దుప్పట్ల పంపిణీ


మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్


కాప్రా సర్కిల్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్లు


కుషాయిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్


బటన్‌గూడలో ఉద్యమకారులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు


గౌతంనగర్‌లో జెండా ఎగరవేస్తున్న కార్పొరేటర్ మేకల సునీతయాదవ్


నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్‌లో సీఐ నాగరాజు


గౌతంనగర్‌లో జెండా ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ బీ-బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్‌యాదవ్


జిలా కార్యాలయం వద్ద చైర్మన్ రోశిరెడ్డి


హెచ్‌బీకాలనీ వార్డు కార్యాలయం వద్ద కార్పొరేటర్ ప్రభుదాస్


ఎన్ఎఫ్‌సీ వద్ద గ్రేటర్ మాజీ మేయర్ బొంతు రాంమోహన్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి


హబ్సిగూడలోని క్యాంపు కార్యాలయంలో జెండావిష్కరిస్తున్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి


మల్లాపూర్‌లో కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి


నాచారం వార్డు కార్యాలయం వద్ద కార్పొరేటర్ శాంతిసాయిజెన్‌శేఖర్


వినాయక్‌నగర్‌లో కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మీ


విజయ హైస్కూల్‌లో..

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

బోడుప్పల్: తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. బోడుప్పల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన అవతరణ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఎగురవేసి సోనియాగాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పాన్నం తరుణ్‌గౌడ్, నియోజకవర్గ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, నేతలు బాలరాజ్‌గౌడ్, రాపోలు శంకరయ్య, వెంకటేష్‌గుప్తా, రాపోలు రామస్వామి, పోగుల దిలీప్‌రెడ్డి, విశ్వంగుప్తా పాల్గొన్నారు.

సోనియా ఇచ్చిన వరం తెలంగాణ

రామంతాపూర్: ప్రధాన రహదారి రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర విభజన వేడుకల్లో శుక్రవారం కాంగ్రెస్ సీనియర్ నేత రాగిడి లక్ష్మారెడ్డి, కార్యకర్తలు, నేతలతో కలిసి సోనియా గాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఆయన మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో వందలాది మంది తెలంగాణ బిడ్డల ఆత్మ బలిదానాలకు చలించిపోయిన సోనియా గాంధీ ఇచ్చిన వరం తెలంగాణ రాష్ట్రం అన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ సెక్రటరీ పసూల ప్రభాకర్‌రెడ్డి, ఆగిరెడ్డి శివారెడ్డి, వినోద్, రఫీక్, నవీన్, సుధాకర్‌రెడ్డి, మేడల మల్లికార్జున్‌గౌడ్, గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



అవతరణ దినోత్సవ వేడుకల్లో కాంగ్రెస్ నేతలు


ఆవిర్భావ వేడుకల్లో కాంగ్రెస్ నేతలు


ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా ఇందిరాగాంధీ పార్కు వద్ద..


మౌలాలిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..


కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న నందికంటి శ్రీధర్


అల్వాల్‌లో సోనియాగాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్


మల్లాపూర్ అశోక్‌నగర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

నేడు రైతు దినోత్సవ కార్యక్రమాలు

కీసర: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం కీసర, యాద్గార్‌పల్లి గ్రామాల్లోని రైతు వేదికల వద్ద రైతు దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తామని, కీసర మండల వ్యవసాయాధికారి మాధవిలత తెలిపారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే రైతు దినోత్సవ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆమె కోరారు.

దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం


కొత్త కిశోర్‌గౌడ్

బోడుప్పల్: బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం చేస్తోందని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్ అన్నారు. బోడుప్పల్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, అభివృద్ధిపై శ్రద్ధ పెట్టకుండా కేవలం ఉత్సవాలపై దృష్టి సారిస్తున్నారన్నారు. బోడుప్పల్ నగర పాలక సంస్థ దీనస్థితిలో ఉందని, కాలనీలు మురికి కూపంగా మారాయని, ప్రధాన రహదారులన్నీ గుంతలుగా ఏర్పడటంతో వాహనదారులు, పాదచారులు రాకపోకలు సాగించడానికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉత్సవాలకు రూ.20 లక్షల మున్సిపల్ నిధులు ఖర్చు చేస్తున్నారన్నారు. కమిషనర్, టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ ఇన్‌చార్జి అధికారులు ఉండటంతో పనులు ముందుకు సాగడం లేదన్నారు. ఇకనైనా అధికారులు, మంత్రి మల్లారెడ్డి ఉత్సవాలను ఆపి అభివృద్ధిపై దృష్టి సారించాలని ఆయన కోరారు.

ఆత్మరక్షణకు కరాటే దోహదం

జవహర్‌నగర్: మాస్టర్ రమేష్ ఆధ్వర్యంలో రణవీర్ తైక్వాండో అకాడమీ బెల్టుల ప్రదానోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇటీవల నిర్వహించిన తైక్వాండో పరీక్షలో జవహర్‌నగర్‌కు చెందిన పలువురు విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. కార్యక్రమానికి ఆర్టీఏ వైస్ ప్రెసిడెంట్ కొండల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికేట్లు అందజేశారు. ఈ సందర్భంగా మాస్టర్ రమేష్ మాట్లాడుతూ.. ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తైక్వాండో నేర్చుకోవాలన్నారు.

డా.రామకృష్ణకు సన్మానం

ఉస్మానియా యూనివర్సిటీ: తెలంగాణ అలయ్ బలయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఓయూ అధ్యాపకులు డా.రామకృష్ణను హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ సన్మానించారు.

దేశానికి దిక్సూచి తెలంగాణ

మాజీ మేయర్ బొంతు రామ్మోహన్

రామంతాపూర్: డివిజన్ పరిధిలోని నెహ్రూనగర్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వరరావు కార్యాలయంలో నిర్వహించిన జెండావిష్కరణ కార్యక్రమానికి మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు దేశానికే దిక్సూచిగా మారాయన్నారు. దేశంలోని పలు రాష్ట్రాలు మన పథకాలు అమలు చేయడానికి ఆసక్తి కనబరుస్తున్నాయన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, సీనియర్ టీఆర్ఎస్ నేత గంధం నాగేశ్వర్‌రావు, ఇంద్రసేనారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, జానకి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.


జెండా ఆవిష్కరణలో మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ తదితరులు

బీజేపీ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు


మచ్చబొల్లారంలో బీజేపీ నాయకులు


నాచారంలో వేడుకలలో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, బీజేపీ నాయకులు

'ప్రొటోకాల్ పాటించకుండా అవమానించారు'


ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి

ఘట్‌కేసర్: మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలకు ఆహ్వానించకుండా కావాలనే అధికారులు అవమానించారని ఘట్‌కేసర్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఘట్‌కేసర్ ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేడుకలకు ఆహ్వానం పంపారని, ఈ సంవత్సరం సమాచారం ఇవ్వకుండా అధికార పార్టీ తొత్తులుగా అధికారులు పనిచేస్తున్నారని ఆరోపించారు. రాక్షస పాలనకు ఇది నిదర్శనం అన్నారు. ప్రశ్నించిన వారిని అణిచివేసే దోరణిని అవలంభిస్తూ బీఆర్ఎస్ కార్యకర్తల్లా అధికారులు వ్యవహరిస్తున్నారన్నారు. ఎంపీపీకి ఆహ్వానం పంపకపోవడం ఎంత వరకు సమంజసమని, అధికార పార్టీ నాయకులు చెప్పిందల్లా చేయకుండా పునరాలోచన చేసుకోవాలని సూచించారు.